# ఆగస్టు 20న సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి!

## డిమాండ్స్

1. ప్రభుత్వరంగ సంస్థల డిజిన్వెస్టుమెంటు, ప్రైవేటీకరణ ప్రతిపాదనలు విరమించాలి. కాంట్రాక్టరీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాలను విరమించాలి.
2. ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల వేతన సవరణ త్వరగా జరగాలి. ఎగ్జిక్యూటివ్స్, నాన్-ఎగ్జిక్యూటివ్స్ వేతనాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించాలి.
3. బేసిక్ పేలో పర్సంటేజిగా ఇంక్రిమెంటును నిర్ధారించాలి.
4. కాంట్రాక్టు కార్మికుల వేతనాన్ని రెగ్యులర్ ఉద్యోగుల కనీస వేతనంతో సమంగా పెంచాలి.
5. 50 శాతం డి.ఎ. మెర్జర్‌ను 1.1.2005 నుండి అమలు చేయాలి.
6. ఖాయిలాపడిన ప్రభుత్వరంగ సంస్థలను పునరుద్ధరించాలి. ఇందుకు ప్రభుత్వం విధాన పరంగా, ఆర్థికపరంగా మద్దతు నివ్వాలి.
7. రిక్రూట్‌మెంటు జరిపి ప్రభుత్వరంగ సంస్థలలో వేకెన్సీలను భర్తీ చేయాలి.

ట్రేడ్ యూనియన్ల స్పాన్సరింగ్ కమిటీ పిలుపు ననుసరించి 2008 ఆగస్టు 20న జరుగు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు పై డిమాండ్స్‌తో పాల్గొనాలని 'కమిటీ ఆఫ్ పబ్లిక్ సెక్టర్ ట్రేడ్ యూనియన్స్ (సిపిఎస్‌టియు)' పిలుపునిచ్చింది. కాబట్టి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరూ ఈ సమ్మెలో పాల్గొనాలని కోరుతున్నాము.

బిఎస్ఎన్ఎల్‌లో 10 శాతం వాటాలు అమ్మాలని ఇటీవల ప్రభుత్వం ప్రతిపాదిం చింది. కానీ ఈ విధంగా అమ్మగా వచ్చిన సొమ్ము బిఎస్ఎన్ఎల్‌కు దక్కదు. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జాతీయ పునరుద్ధరణ నిధి'కి ఇది జమ అవుతుంది. కాబట్టి డిజిన్వెస్టుమెంటు వలన లభించే సొమ్ముతో సంస్థ అభివృద్ధి జరుగుతుందనే ప్రచారం అబద్ధం. డిజిన్వెస్టు మెంటుకు అనుకూలంగా ఉద్యోగులను ప్రలోభపెట్టేందుకు ప్రతి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగికి 500 షేర్లు షేరు రూ. 10 చొప్పున కేవలం రూ. 5000కే ఇస్తామని, మార్కెట్లో షేరు విలువ రూ. 300 నుండి 400 వరకు ఉంటుందని, కాబట్టి ప్రతి ఉద్యోగికి దీనివలన రూ. 1,50,000 కనీస లాభం వస్తుందని ప్రభుత్వం ఊరిస్తున్నది. ఇందుకు అంగీకరిస్తే ఇది సంస్థ ప్రైవేటీ కరణకు మరియు ఉద్యోగానికి, పెన్షన్‌కు భద్రతలేని పరిస్థితికి దారితీస్తుంది. రూ. 40 లక్షల కోట్ల విలువగల బిఎస్ఎన్ఎల్‌కు కేవలం రూ. 2 లక్షల కోట్ల విలువే కట్టి అతి తక్కువ ధరకు స్వదేశీ, విదేశీ బడా పెట్టుబడిదారులకు అమ్మే క్రమానికి ఇది ప్రారంభం. బిఎస్ఎన్ఎల్‌తో పాటు ఇతర ప్రభుత్వరంగ సంస్థల డిజిన్వెస్టుమెంటుకు కూడా ప్రభుత్వము ప్రయత్నిస్తున్నది.

ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులకు తేది 1.1.2007 నుండి వేతన సవరణ జరగాల్సి ఉండగా బిఎస్ఎన్ఎల్‌తో సహా ఏ ప్రభుత్వరంగ సంస్థలో కూడా వేతన సవరణ చర్చలు ప్రారంభం కాలేదు. కానీ ఎగ్జిక్యూటివ్స్‌కి మాత్రం భారీస్థాయిలో వేతనాలు పెరిగేందుకు వీలుగా 'పే రివిజన్ కమిటీ' సిఫార్సులు చేసింది. ఇంతేగాక ఉద్యోగం, వేతనం మేనేజిమెంటు దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా ఈ కమిటీ సిఫార్సులున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలలో రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గి కాంట్రాక్టు కార్మికుల సంఖ్య పెరుగుతున్నది. కానీ కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం, సాంఘిక భద్రత, పనిగంటలు తదితర చట్టాలు అమలు కావటంలేదు.

బిఎస్ఎన్ఎల్‌లో రిక్రూటైన ఉద్యోగులతో పాటు అనేక ప్రభుత్వరంగ సంస్థల, ప్రైవేటు రంగ సంస్థల ఉద్యోగుల ఇపిఎఫ్ నిధిని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు హెచ్ఎస్‌బిసి, ఐసిఐసిఐ, రిలయన్స్ తదితర ప్రైవేటు ఫండ్ మేనేజింగ్ కంపెనీల నిర్వాకానికి అప్పగించాలని ఇటీవల ఇపిఎఫ్ సంస్థ నిర్ణయించింది. పెన్షన్ నిధులను కూడా ప్రైవేటు పెన్షన్ ఫండ్ కంపెనీ లకు అప్పగించేందుకు వీలుగా పార్లమెంటులో 'పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ & డెవలప్‌మెంట్ అథారిటీ' చట్టాన్ని ఆమోదింపజేసే ప్రయత్నంలో ప్రభుత్వము ఉన్నది. ఈ విధానాల వలన ఉద్యోగుల కష్టార్జితమైన ప్రావిడెంట్ ఫండ్‌కు, పెన్షన్‌కు భద్రత లేకుండా పోతుంది.

వామపక్షాల మద్దతుపై ఆధారపడాల్సిన అవసరం ఇప్పుడు లేనందున కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను ఉధృతంగా అమలుచేసి విదేశీ, స్వదేశీ బడా పెట్టుబడిదారులకు అత్యధిక లాభాలు చేకూర్చే ఆరాటంలో యుపిఏ ప్రభుత్వం ఉన్నది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినా పట్టించుకోవటంలేదు. అసంఘటిత కార్మికుల సమస్యలు, రైతుల సమస్యలు పట్టించుకోవటం లేదు. అణు ఒప్పందం పేరుతో అమెరికా సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకు అను గుణంగా ప్రభుత్వం తన విధానాలను రూపొందిస్తున్నది.

కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిన గత ఎన్‌డిఏ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన విశాల ఐక్య పోరాటాల కారణంగా ఆ ప్రభుత్వము ఎన్నిక లలో ఓడి పోయింది. దీని ఫలితంగా ప్రైవేటీకరణ విధానాలకు బ్రేకు పడింది. ఇప్పుడు యుపిఏ ప్రభుత్వానికి కూడా ఇదే విధంగా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఏర్పడింది.

కాబట్టి ఆగస్టు 20 ఉదయం 6 గంటల నుండి జరుగు ఒకరోజు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులందరూ పాల్గొని యుపిఏ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన తెలియజేయాలని కోరుతున్నాము.

అభినందనలతో

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

**................................................ జిల్లా**

**శాఖ**